నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com



జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలికి స్వాగతం పలికిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని నల్గొండ జిల్లాలో 3 రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు ఎలక్ట్రిసిటీ గెస్ట్ హౌస్ వద్ద పూల మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

సేవలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడే జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంత్ సేవలాల్ 285వ జయంతి సందర్భంగా బంజారాలు పెద్ద ఎత్తున వేడుకలు జరుకునే అవకాశం ఉన్నందున ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఐచ్ఛిక సెలవు ఇవ్వాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సేవలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలిడే ప్రకటించినందున ఈ ఏడాదిలో ఇచ్చే ఐదు సెలవుల్లో సేవలాల్ జయంతి ఉత్సవం జరిపే రోజు ఆయా మండలాలలో ఆప్షనల్ హాలిడే జాబితాలో చేర్చి సెలవు ప్రకటించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ , డిఈఓ దృష్టికి తీసుకువెళ్లి బంజారా ఉద్యోగుల సంఘం తరపున సెలవుపై ప్రకటన చేయిస్తామని చెప్పారు.సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు గోపి, భాబుసింఘ్, మక్ల నాయక్,శ్రీను, సైద, జామ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రైతు బంధు అడిగితే... చెప్పుతో కొడ్తారా..



రైతులు తిరిగి కొడ్తే మూడుపండ్లు రాలుతాయి...

- ఇది రాజకీయ సభ కాదు.. ఉద్యమ సభ
- యాదాద్రి పవర్‌పాంట్లు 90శాతం పనులు పూర్తిచేశాం
- నల్లగొండ నుంచే కృష్ణాజలాల సాధన ఉద్యమ శ్రీకారం
- బహిరంగ సభలో మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తన ప్రభుత్వంలో రైతు బంధు మంచిగా వచ్చింది.. కాలం రాగానే సాగునీటితో పాటు నిరంతరం కరెంట్ ఇచ్చాం. పెట్టుబడికి అవసరమైన సాయం అందించాం. ప్రతి రైతూ సెల్‌ఫోన్ ఏడాదికి రెండుసార్లు టింగ్‌టింగ్‌మని మోగేది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు.. రైతు బంధు అడిగితే చెప్పుతో కొట్టాలి అని జిల్లాకు చెందిన మంత్రి అన్నాడు. అంత అహంకారమా.. అదే రైతు తిరిగి కొడ్తే మూడుపండ్లు రాళ్లుతాయని, రైతుల చెప్పులు కూడా గట్టిగా ఉంటాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజలాల వాటా సాధనకోసం చేపట్టిన మంగళవారం నల్లగొండకేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు కండ్ల కావరం పెరిగిందన్నారు. నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారన్నారు. పొద్దున్లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రైతు బంధు ఇవ్వడం చేతగాక అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. గతంలో కరెంట్ పోయేది కాదని, ఇప్పుడు కరెంట్ ఉండడంలేదని అన్నారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సమావేశంలో పాల్గొని మాట్లాడుతుంటే ఏడుసార్లు కరెంట్



పోయిందని గుర్తు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్లలో రూ.30వేల కోట్ల ఖర్చుతో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పతి చేసే పవర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని, ఇప్పటికే 90శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. రామగుండం ఎన్‌టీపీఎస్ పవర్ ప్రాజెక్టు ద్వారా 800మెగావాట్ల కరెంట్ వస్తుందని, కరెంట్ ఉన్నప్పటికీ కరెంట్ ఎందుకివ్వడంలేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కరెంట్, నీళ్లు ఎలా వచ్చాయో అదేవిధంగా ఇవ్వాలని, దాని కోసం కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలో ఆముదాలు పండించేవారని, తాము వచ్చాక వరి పండిస్తున్నారని అన్నారు. జిల్లాలో రూ.లక్షా50వేల మంది ఫ్లోరైడ్‌తో బాధపడి వంగిపోయారని దానిని నివారించాలని ప్రధానిమంత్రి వద్దకు వెళ్లినా ప్రయోనం లేకుండా పోయిందని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్‌ప్రభుత్వం వచ్చాక ఇంటింటికి సురక్షిత నీరు అందించి జీరో ఫ్లోరైడ్‌గా మార్చామని చెప్పారు. కొంతమంది సన్యాసులు తెలివి లేక నల్లగొండలో సభ పెడితే వ్యతిరేకమని అనుకుంటున్నారని, ఇప్పుడు ఓట్లు కూడా లేవని, ఇది రాజకీయ సభ కాదని, ఇది ఉద్యమ సభ అని చెప్పారు. ఇది చిల్లమల్లర సభ కాదని కృష్ణాజలాల హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమానికి శ్రీకారం చుట్టే సభ అని అన్నారు. ఈ సభ కేంద్ర ప్రభుత్వానికి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఒక హెచ్చరిక లాంటిదన్నారు. అధికారం శాశ్వతం కాదని తెలంగాణ ప్రజలు అధైర్య పడొద్దని అదే జెట్‌స్పీడ్‌తో మళ్లీ అధికారంలో వస్తామని చెప్పారు. అప్పటి వరకు పార్టీ ఏ పిలుపునిచ్చినా విజయంతం కోసం శ్రేణులు కృషి చేయాలన్నారు. తాను అనారోగ్యంతో ఉన్నా కర్రచేతపట్టుకొని నడుస్తున్నా కృష్ణాజలాలపై జరగుతున్న అన్యాయాన్ని నాలుగు ముచ్చట్లు మీకు చెప్పిపోదామని వచ్చామని చెప్పారు. నా కల్వకుర్తి ఎత్తిపోతల, సాగర్, శ్రీశైలంతో పాటు కొత్త ప్రాజెక్టులకు గండి పడుతుందని కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓట్లేసిన పాలమూరు, నల్లగొండ, ఖమ్మం ప్రజల గొంతుకోసి ఆంధ్రా ప్రయోజనాల కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు తెలంగాణ ప్రభుత్వం వంత పాడుతున్నది అని వారు విమర్శించారు. కృష్ణా ప్టాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పడం అంటే ఆంధ్రాకు అప్పజెప్పడమేనంటూ విమర్శలు గుప్పించారు. ఆంధ్రా కోరుకున్నది ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ఒక్కటేనని, పూర్తి చేసుకున్న పాత ప్రాజెక్టులు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య, కేంద్రం ట్రిబ్యునల్ ద్వారా నీటి





కంఠంలో ప్రాణమున్నంతవరకు తెలంగాణ హక్కుల సాధన కోసం పోరాడుతానని, మీరందరు కూడా పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్ త్యాగాల పార్టీ

- పదేండ్లు తెలంగాణ కోసం పోరాటం
- పదేండ్లు ప్రజలకు సేవ చేసాం మళ్లీ పోరాడుదాం
- కృష్ణా జలాల కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-నల్గొండటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, కృష్ణాజలాల పంపిణీని కేఆర్ఎంబీకి అప్పగించటం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనమని మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ చలో నల్లగొండ నినాదంతో మంగళవారం జిల్లా కేంద్రంలో రెండు లక్షల మందితో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయనమాట్లాడారు. కృష్ణా జలాలపై కేంద్రం పెతనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ చర్యల మూలంగా పాలమూరు రంగారెడ్డి, వాటాలు ఖరారు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా నేటి హక్కులకోసం అందర్నీ కలుపుకు పోవాలన్నారు. ఈ దిశగా వత్తిడి పెంచడానికి ప్రజా క్షేత్రంలోకి పోతామన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కృష్ణా జలాల ట్రిబ్యునల్ వివాదం ప్రధాని మోడీ తీర్చడానికి 9 ఏండ్లకు పైగా పట్టిందన్నారు. నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణా జలాల విషయంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు తీర్చుకుంటాయని, కేంద్రం తల దూర్చవద్దని కరాకండిగా మాట్లాడి పోరాడారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క తడి నీరు కోసం కేసీఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేశారని, కేసీఆర్ పోరాటానికి తలగ్గిన ప్రభుత్వం ఒక పంట నీరు విడుదల చేసిందని గుర్తు చేశారు. గత పది ఏళ్లలో సాగునీరు తాగునీరు తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించామని తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కష్టాలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్రావు, ఎంసీ కోటిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్లు ,ఎలిమినేటి సందీప్ రెడ్డి, బండ నరేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్, భాస్కర రావు, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్య యాదవ్, సైదిరెడ్డి, ఫైల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, నోముల భరత్ కుమార్,అచ్చంపేట మాజీ గువ్వల బాలరాజు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర నాయకులు తే రా చిన్నపరెడ్డి

16 న దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 న చేపట్టే దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల కార్మిక, రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలుచేసి సంక్షేమానికి తూట్లు పొడిచారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజల సంపదను ధారాదత్తం చేసారనివిమర్శించారు. ప్రధానంగా రైతు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారన్నారు. హక్కుల సాధన, చట్టాల పరిరక్షణ కోసం రైతులు కార్మికులు పోరాటాలు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దేశ రాజధానిలో రైతులు ఆందోళన చేసేందుకు సిద్ధమైతే రైతులు ఢిల్లీకి రాకుండా సరిహద్దుల్లో అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎక్కడికక్కడే రైతులను నిర్బంధించి అడ్డుకుంటున్నారని ఇది ప్రజాసామానికి గొడ్డలిపెట్టు అన్నారు. కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తించేలా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. ఢిల్లీ ఉద్యమంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. ఆఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలను పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆయా పార్టీల కార్మిక, రైతు సంఘాల నాయకులు బంటు వెంకటేశ్వర్లు, వస్కుల మట్టయ్య, రవినాయక్, తిరుపతి రామూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, పిల్లుట్ల సైదులు, వినోద్ నాయక్, పాపానాయక్, వరలక్ష్మి, పాదురి గోవర్ధన, ఊర్మిళ, వస్కుల సైదమ్మ, కరీ మున్నిశ, గోవిందరెడ్డి, చౌగాని వెంకన్న, కోడిరెక్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిశు సంరక్షణపై మరింత శ్రద్ధ అవసరం

- ప్రతినెల పిల్లలకు మెడికల్ చెకప్‌లు చేయించాలి
- జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శిశు సంరక్షణపై మరింత శ్రద్ధ అవసరమని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి అన్నారు. మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని బాలసదనం, శిశుగృహాన్ని సందర్శించి రికార్డులు, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిల్లల సంరక్షణ, సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలను పేద పిల్లలకు, అనాథ పిల్లలకు అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా అధికారులు వారికి వసతి కల్పించి, విద్యను అందించి ఉన్నతమైన వారిగా తీర్చిదిద్దాలని సూచించారు. స్పోర్ట్స్ కిట్స్, బీరువాలు, వాషింగ్ మిషన్, ఇస్త్రీపెట్టె, లాకర్లు వంటి అన్ని సౌకర్యాలు వినియోగించుకోవాలని తెలిపారు. బాలసదనం నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడకుండా చూసుకోవాలన్నారు. బాలసదనంలో 18 మంది పిల్లలు ఉన్నారని,ఆయా



పిల్లలకు సంబంధించిన వివరాల గురించి ప్రశ్నించగా కొంతమంది పిల్లలు అనాథలని, కొంతమంది పిల్లలకు సంరక్షకులు ఉన్న పోషణ నిమిత్తం బాలసదనంలోనే ఉంచారని అధికారులు వివరించారు. బాలసదనంలో ఆరేండ్ల నుండి 18 ఏండ్ల వయస్సు గలవారు నివసిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి యోగక్షేమాలు చూసుకునేందుకు బంధువులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. గైనిక్ ప్రాబ్లమ్స్ తలెత్తిన విద్యార్థుల వివరాలు వారికి అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల పిల్లలకు మెడికల్ చెక్‌అప్ చేయించాలని సూచించారు. బాలసదనంలో సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ రాజకుమార్, సిడిపిఓ హరిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, ఇన్‌స్పెక్టర్ అరుణ్ త్యాగి పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా దత్తత ఇవ్వాలి

శిశుగృహంలో ఉన్న నలుగురు పిల్లలను జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి పరిశీలించారు. శిశుగృహంలో ఉన్న పిల్లలను ఏ పద్ధతిలో దత్తతను ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. నిబంధనలకు అనుగుణంగా పిల్లలను ఇతరులకు దత్తత ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు శిశు గృహంలో ఎంతమంది అడ్మిట్ అయ్యారని అధికారులను ప్రశ్నించగా 400 మంది అడ్మిట్ అయి, 215 మంది పిల్లలను దత్తత ఇచ్చినట్లు వివరించారు. ప్రస్తుతము నలుగురు పిల్లలు ఉండగా, ఇద్దరు విద్యార్థులు రిజర్వు దత్తత చేసినట్లు వివరించారు. ఇంకా 200 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఆలిండియా గైడెన్స్ ప్రకారమే పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ గణేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, ఇన్స్పెక్టర్ అరుణ్ త్యాగి, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నవతెలంగాణ-

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

నేషనల్ సైన్స్ డే పోటీలలో భాగంగా ఈనెల 12న నల్లగొండ జిల్లాలో డైట్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాటల పోటీలలో ఆర్ నవ్య శ్రీ విద్యార్థిని జిల్లా ప్రథమ బహుమతి సాధించగా, వ్యక్తిత్వ పోటీల్లో బొడ్డుపల్లి స్పందన జిల్లా ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు ఉపాధ్యాయులు అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థినిలను అభినందించిన వారిలో ఉపాధ్యాయులు నల్ల నరసింహ, జి. జగదీశ్వర్, కొర్ర లోక్యా నాయక్, సముద్రాల సీనయ్య ఉమామహేశ్వరి, ఎం జనార్దన్ రెడ్డి, జి దేవకుమార్, డి.సైదా నాయక్ ,సీతారాం, డి. చంద్రయ్య, ఎం. సూర్య ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికులసమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు.దేశంలో జరిగే కార్మికుల పైన రైతుల పైన వ్యతిరేకమైన చట్టాలను తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికుల నడ్డి విరుస్తుందని అన్నారు. రైతుల పట్ల వ్యతిరేకమైన చట్టాలను తీసుకొచ్చి అన్నం పెట్టే రైతులకు మోదీ ప్రభుత్వం బేడీలు వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరే పల్లి మల్లయ్య, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ టి రామకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు ప్రభాకరు, రైతు సంఘం నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గారు తదితరులు పాల్గొన్నారుఈ విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరే పల్లి మల్లయ్య డివైఎఫ్ఐ మండల కన్వీనర్ టి రామకృష్ణ గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు ప్రభాకరు రైతు సంఘం నాయకులు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి: ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులు పండించినటువంటి పంటలకు ఎమ్మార్పీఎస్ మినిమం సపోర్ట్ ప్రైస్ మద్దతు చెల్లిస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదనానరు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు వి అలివేలు, కే.ముత్యాలు, ఏ మధు, వి మంగమ్మ ,వి ఉషమ్మ, వి భారతమ్మ ,యాదమ్మ ,సువర్ణ, సుమలత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ అన్నారు.మంగళవారం స్థానికంగా సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఆది మల్ల సుధీర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు బొజ్జ ఎల్లమ్మ ,ఆశీర్వాదం, జ్యోతి,శోభ. అమృతయ్య, భద్రయ్య, లింగయ్య, జనయ్య పాల్గొన్నారు.

మద్రిగూడ : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పాల్గొనేందుకు మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ లో ఇన్చార్జి ఏపిఎం కిషన్ నాయక్ కు వివోఏలు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంట మంజుల,సంఘం బంధం అధ్యక్షురాలు గంట సునీత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
బుధవారం | ఫిబ్రవరి 14. 2024 | www.navatelangana.com

సంతు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 15 నుండి 21 వరకు జరిగే సంతు సేవాలాల్ మహారాజు జయంతి వేడుకల నిర్వహణ గురించి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఉత్సవాల నిర్వహణ గురించి చర్చించారు అనంతరం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా ధరావత్ నవీన్ నాయక్ మఠంపల్లి కార్యదర్శిగా తేజ నాయక్ ట్రెజరర్ గా బానోతు నాయక్ ఎన్నుకున్నారు .ఈ సమావేశానికి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల తాసిల్దారులు మరియు గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను విరివిగా ఉపయోగించుకోవాలి

- కౌన్సిలర్ లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



అంగన్వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి 6 యేండ్ల లోపు పిల్లలకు కంటి కి సంబంధించిన ఏ విటమిన్ సప్లిమెంటు ను అందించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని వార్డ్ కౌన్సిలర్ చిరివెళ్ళ లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం స్థానిక 27 వ వార్డ్ లో చిన్నారులకు ఆమె ఏ విటమిన్ అందించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యం గా పని చేస్తుందని పేర్కొన్నారు.అందులో భాగంగా చిన్న పిల్లల్లో కంటి కి సంబంధించిన సమస్య లను రానివ్వకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నారని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో టీచర్ శారద, ఆయా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక గ్రామీణ బంద్‌కు మద్దతు

- వ్యవసాయ మార్కెట్ హమాలీలు
- నెమ్మా ది వెంకటేశ్వర్లు,ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌కు వ్యవసాయ మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందినీ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాధి వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళ వారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సమావేశంలో ఆయన హమాలీలను ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, కర్షక, వ్యతిరేక నిర్ణయాల వల్ల రైతు కూలి కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే చట్టాలు తెచ్చారు తప్ప సమాజానికి లాభాలు తెచ్చే ప్రయత్నం చేయలేదన్నారు. హమాలీ కార్మికులు ఎగుమతి ,దిగుమతి చేయటం వల్ల చిన్న వయస్సులో నడుములు వంగీ కాళ్ళు వంకర పోతున్నాయని అయన వాపోయారు. వెయ్యి మంది పైగా ఉన్న వ్యవసాయ మార్కెట్ లో హమాలీ కార్మికులకు మంచి నీటి అవసరం ఎంతైన ఉందన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే స్వీపర్స్, డబ్బా, దడవాయి కార్మికులకు రాను పోను చార్జీలు ప్రతి కార్మికుడికి 150 రూపాయల చార్జీలు ఇవ్వాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నెమ్మాధి



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, హమాలీ సంఘము అధ్యక్షుడు లింగనాయక్, సత్త నాయక్, బద్రు నాయక్, వేల్పుల వెంకన్న, నర్సింహా రావు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామంలో ఇంటిలో గత తొమ్మిది నెలల కింద తాళం వేసిన ఇంటిలో చొరబడి బంగారం చోరీ చేసిన దొంగలు మంగళవారం పోలీసుల చేతికి చిక్కారు. డీఎస్పీ నాగభూషణం తెలిపిన వివరాల ప్రకారం చీదెళ్ళ గ్రామానికి చెందిన ఇద్దరు దొంగలు అదే గ్రామానికి చెందిన వంగవీటి శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి గత తొమ్మిది నెలల క్రింద తీర్థయాత్రలకు వెళ్ళగా అదే అదునుగా భావించి తాళాలు పగులగొట్టి బీరువాలోని బంగారు నగలను చోరీ చేశారు. వెంటేనే అమ్మితే అనుమానం వస్తుందని మంగళవారం నగలను సూర్యాపేటలో అమ్మేందుకు వెళ్తుండగా మండల పరిధిలోని మాచారం గ్రామ శివారులోని పోట్లపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ రవీందర్ సిబ్బందితో కలిసి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై మాచారం నుండి సూర్యాపేట వైపు చాలా వేగంగా వెళ్తుండగా యస్ఐ, సిబ్బంది ఆపినా ఆపకుండా వెళ్తుండడంతో అనుమానం వచ్చి వెంబడించి పట్టుకున్నారు. వారిని తనిఖీ చేయగా, బంగారు నగలు ఉండడంతో విచారణ చేయగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. వారి వద్ద వున్న



బంగారు నగలు, మరియు అతని మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. కాగా నేరస్తులు గొబ్బి సందీప్(24), రెడపంగి యశ్వంత్(19) అని వారి నుండి నగలు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్, లింగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్స్‌ను తనిఖీ చేసిన మైనింగ్ అధికారులు

నవతెలంగాణ-చివ్వేంల



మండల పరిధిలోని ఉంద్రు గొండ గ్రామంలోని ఎస్ జె రెడ్డి క్రషర్ మిల్లుపై స్థానిక ప్రజలు యిచ్చిన ఫిర్యాదు మేరకు మైనింగ్ అధికారులు తనిఖీ చేశారు.మంగళవారం మైనింగ్ అధికారులు తనిఖీలకు వస్తున్నారని విషయం తెలుసుకుని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు క్వారీ వద్దకు చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ అశోక్ రెడ్డి ,ఎస్సై వెంకట్ రెడ్డి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం మైనింగ్ ఏడి బివి వెంకటరమణ మాట్లాడుతూ ఎస్ జె రెడ్డి క్రషర్ మిల్లు లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వారీ ని ,అదేవిదంగా క్రషర్ మిల్లు పరిసర ప్రాంతాల్లో డంపు చేసిన మెటీరియల్ ను సర్వే చేస్తున్నట్లు తెలిపారు . మూడు రోజుల్లో సర్వే రిపోర్ట్ వస్తుందని సర్వే రిపోర్ట్ వచ్చిన వెంటనే ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పొల్యూషన్ బోర్డ్ ఏఈఈ శంకర్ బాబు,డి ఎస్పీ నాగభూషణం,మైనింగ్ ఆర్ ఐ కృష్ణమరాజు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు,ఆర్ ఐ రామారావు, ఉంద్రు గొండ, వల్లభాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తి పై దాడి ..తీవ్ర గాయాలు



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని తాటి చెట్టు ఎక్కి వస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని తుమ్మలపెన్పహాడ్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాటి చెట్లు ఎక్కి వస్తున్న కాట్ల సందీప్ 25. ను అదే గ్రామానికి చెందిన ఎరగానీ లింగయ్య కల్లు గీసే కత్తితో దాడి చేసి తీవ్రంగా నరికి గాయపరిచాడు . ఈ ప్రమాదంలో సందీప్ తల మెడ వీపు పై గాయాలయ్యాయి. గాయాలైన సందీప్ ను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు.సందీప్, లింగయ్య ల మధ్య గత కొంతకాలంగా కుటుంబ వివాదాలు ఉన్నాయనీ, పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా చేసుకున్నట్లు తెలిపారు. సందీప్ సోదరుడు కాట్ల లింగయ్య పిర్యాదు మేరకు హత్య నేరం కింద కేసు నమోదు చేసుకొనీ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై సైదులు తెలిపారు.

సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఈనెల 15న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోనీ బాలాజి ఫంక్షన్‌హాల్‌లో జరిగే గిరిజన ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సంత్ సేవాలాల్ నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు దరావత్ జుమ్మిలాల్, అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి భానోత్ కిస్టు నాయక్, తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు గూగులోతు రాజు నాయక్ , రనజ, మోహన్ నాయక్ ,కోశాధికారి ధరావత్ రవి నాయక్, రాజశేఖర్, లఘుపతి, సుధాకర్ నాయక్, లకు పతి, భాస్కర్ నాయక్, భీమా నాయక్, భాస్కర్ నాయక్, రవీ నాయక్,సైదా, సోమన్న , జైపాల్, యాకూ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్, వైస్ చైర్ పర్సన్‌లకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పురపాలక సంఘం చైర్మెన్‌గా ఎన్నికైన బచ్చలకూరి ప్రకాష్‌ను, వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన అలక సరితలను పీఆర్టీయూటీయస్ పాలకవీడు మండలశాఖ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పాలకవీడు మండల పీఆర్టీయూటీయస్ శ్రేణులు సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమంలో పీఆర్టీయూ టీయస్ పాలకవీడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రగడ శేఖర్,కొండా బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు షేక్ యూసుఫ్, యడవెల్లి అనంతరెడ్డి, మండల కార్యదర్శి నాగరాజు, ప్రసాద్,మొక్క రమేష్, కిరణ్,స్వప్న, నారాయణ రెడ్డి, కనకతార, విజయకుమారి, సైదమ్మ, కృపానిధి, అంజయ్య, జాని పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా కృషి చేస్తా

మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్



నవతెలంగాణ-నేరేడుచర్ల

రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్‌పర్సన్ అలక సరిత సైదిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పారిశుద్ధ్యం మరియు నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. పట్టణ కేంద్రంలోని పలు వార్డులు ఆయన కమిషనర్ వెంకటేశ్వర్లతో కలిసి వార్డులోని సమస్యలను పరిశీలించారు. చాపల మార్కెట్ దగ్గర ఉన్న బోరింగ్‌ను ఆయన దగ్గరుండి రిపేర్ చేయించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో ఆర్థికలోటు భారంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా నిధులు రప్పించి మునిసిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తామని పార్టీలకతీతంగా పారదర్శకంగా పనిచేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి



కారు అతివేగంగా వచ్చి స్కూటీపై వెళ తున్న ఒక యువకుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించిన ఘటన మంగళవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ వద్ద జరిగింది.ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన జోగు ప్రసాద్ తన స్కూటీపై శుభమస్తు ఫంక్షన్ హాల్ నుండి తిరుమలగిరి క్రాస్ రోడ్ వైపు వస్తుండగా అతివేగంగా వస్తున్న కారు స్కూటీని ఢీకొట్టడంతో స్కూటీపై ప్రయాణిస్తున్న జోగు ప్రసాద్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందడాని తెలిపారు. కారు డ్రైవర్ చింతా నిఖిల్ అతివేగంగా నడపడం మూలంగానే ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ శవాన్ని పోస్ట్ మార్టంనిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మృతుడు జోగు ప్రసాద్ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్లో నైట్ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది.

జేఈఈ మెయిన్స్‌లో జయ విద్యార్థుల విజయభేరి



నవతెలంగాణ-సూర్యాపేట

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి బ్యాచ్ లోనే 21 మంది విద్యా ర్థులు ఆల్ ఇండియా జాతీ యస్థాయిలో 90 కు పైన పర్సంటైజ్ సాధించారని కళా శాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాల ఆవరణలో పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే వెంకటేష్ (99.75), జి చందన (99.56), ఎం హర్షిని (98.97), ఓ విష్ణు తేజ(97.90), కే సిద్ధార్థన్ (98.57), ఓ విష్ణు తేజ (97.90), కే సాయి శివరంజన్ రెడ్డి (97.64), జే గౌతం (97.36), ఎస్ దీక్షిత (97.21), టి శ్రీలక్ష్మి (96.71), కె అభిజిత్ (96.65), ఎం. లాస్య శ్రీ (95.89) ,కే వివేక్ రెడ్డి (95.41), వై రామ్ చరణ్ (95.24) పర్సంటైల్ లతో పాటు 21 మంది విద్యార్థులు 90 పైన పర్సంటేల్ సాధించారనీ వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరచిన విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని డైరెక్టర్లు జేల్లా పద్మ,బింగి జ్యోతి లు అభినందించారు.



చివ్వేంల...

సూర్యాపేట: జేఈఈ మెయిన్స్ ఫలితాలలో పట్టణానికి చెందిన కిరాణ దుకాణం నడిపే మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన కందిబండ కిరణ్ కుమారుడు కందిబండ వెంకటేష్ 99.75 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. జయస్కూల్ నందు పదవ తరగతి వరకు చదివి, జయ జూనియర్ కాలేజి నందు ఎంపీసీ గ్రూప్‌లో చదివిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కందిబండ వెంకటేష్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు ఐఐటి సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదివి విజయం సాధించాడని తెలిపారు. జయ జూనియర్ కాలేజి అధ్యాపక బృందం, డైరెక్టర్ ల ప్రోత్సాహంతో కాలేజ్ టాపర్ గా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు కందిబండ వెంకటేష్ కు అభినందనలు తెలిపారు.

చివ్వేంల: మండలంలోని దూరజ్ పల్లిలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్లో పదవ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్ లో చదివిన ,విజయవాడలో కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్లోం2 చదువుతున్న విద్యార్థి డేనియల్ నిస్సి మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ లో అసామాన్యమైన ప్రతిభను ప్రదర్శించి 99.425 పర్సంటైల్ మార్కులు సాధించారు. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్, ప్రధానాచార్యులుప్రభాకర్,మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రికసమ్మె గ్రామీణ సడక్‌బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీల రామ్మూర్తి కోరారు. పట్టణ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, కోదాటి సైదులు మొగిలిచర్ల రుద్రమ్మ వాసికర్ల జయమ్మ, భాస్కర్ రెడ్డి. నన్నే పంగ శ్రీను, మల్లయ్య, ఎస్కే సయ్యద్ హుస్సేన్ కొమ్మరాజు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామిని జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి దర్శించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. చారిత్రాత్మక ఆలయాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గురునాథం, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీఎస్ ఎం ఎఫ్ సి) ద్వార సూర్యాపేట జిల్లా క్రైస్తవ నిరుద్యోగ యువతకు 2023-24 సంవత్సరమునకు గాను అర్హులైన క్రైస్తవ యువతీ యువకులకు డమసిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ కల్పించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే జగదీశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం మతానికి చెందిన వారై ఉండాలి. కుల ధృవీకరణ పత్రం బి సి (ఇ) మీసేవా ద్వార తహాసిల్దార్ జారీ చేసినది అయి ఉండాలని పేర్కొన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో ఈ నెల 17 న అందజేయాలని పేర్కొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-మోతే



మండలంలోని సిరికొండ జెడ్పీహెచ్ఎస్‌లో శ్రీ దానధర్మచారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గోల్ తండ ప్రధానోపాధ్యాయులు సుంకర సురేష్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాలరావు మాట్లాడుతూ విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాలలో స్కోరు సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు, పదవ తరగతిలో 9.5 సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం కూడా అందిస్తామని సురేష్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, చారి,కోటేశ్వరరావు మారయ్య, సాజిత్, ఎల్ వెంకటేశ్వర్లు ,రాంబాబు, ఉషారాణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి గ్రామీణ భారత్‌బంద్ కరపత్రాలు



నవతెలంగాణ-సూర్యాపేట

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాస్ సాయికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో వన్ టౌన్ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య ఆవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్, ఇతరసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిలో భాగస్వాములు కావాలి

- ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



సంత్ సేవాలాల్ జయంతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గం గిరిజన సంఘం నాయకులతో సేవాలాల్ జయంతి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జయంతి వేడుకల్లో గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సైదా నాయక్, హాజీ నాయక్, లచ్చిరాం నాయక్, రాజు నాయక్, బానోత్ నందలాల్, కృష్ణ నాయక్, ఏఎస్ఐ హనుమాన్ నాయక్, పంతులు నాయక్ ,రామా నాయక్ ,బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల పోలీస్ స్టేషన్లో గత ఆరు, ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన కానిస్టేబుళ్లసిహెచ్ శ్రీనివాస్, నారాయణరెడ్డి, గుండాల సతీష్, సైదులులను వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించి వారు చేసినసేవలను కొనియాడారు. సన్మానించి వారిలో సీపీఐ(ఎం) నాయకులు పోలోజు సైదులు, దీకొండ్ ఉపేందర్, భవాని లింగరాజు, తాందరి ప్రతాప్ గౌడ్, రేసు లింగయ్య యాదవ్, వల్లపు రమేష్, పులిగిల్ల లింగన్న యాదవ్, పిడమర్తి ఉపేందర్, నవీన్, సాయి, మల్లా రెడ్డి, మధు రెడ్డి, తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలో ఫిబ్రవరి 16న జరిగే 2023-24 బడ్జెట్ సమావేశం కోసం మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజనీ రాజశేఖర్ అధ్యక్షతన మున్సిపాలిటీ అకౌంటెంట్ ధనంజయ, మేనేజర్ బుచ్చిబాబు, ఖదీర్ జూనియర్ అసిస్టెంట్‌తో చర్చించి డ్రాఫ్ట్‌ను రూపొందించడం జరిగింది.అనంతరం మీటింగ్ కాపీని జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, స్థానిక ఎమ్మెల్యేలకు పంపించారు.

ఎస్సైని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మద్దిరాల



మద్దిరాల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మధునాయుడుని మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కలిసి శాలువాతో సన్మానించారు. ఎస్ఐ ని కలిసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, రైతుసంఘం జిల్లా నాయకులు పళ్ళ సుదర్శన్, మండల నాయకులు పోలోజు సైదులు, దీకొండ ఉపేందర్, పాల్వాయి కవిత, స్వరాజ్యం తదితరులు ఉన్నారు.

సంక్రాంతి ఫౌండేషన్ సహాయ సహకారాలు మరువలేనివి

నవతెలంగాణ-చిలుకూరు

సంక్రాంతి ఫౌండేషన్ చేసే సహాయ సహకారాలు మరువలేనివని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు సంక్రాంతి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బహుకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంక్రాంతి ఫౌండేషన్ ముందుంటుందన్నారు ఈ సంవత్సరం నుండి పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో మెరిట్ సాధించిన మొదటి 5 మంది విద్యార్థులకు పారితోషికం ఇస్తామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో పట్టా నాగరాజు షేక్ రఫీ ఎస్ కే బాబా వినయ్ ఉపాధ్యాయులు రామిరెడ్డి గుండు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులు



నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని లక్ష్మిదేవికాల్వ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ బండి భిక్షం అనారోగ్య కారణంగా మరణించారు. వారి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామక్రిష్ణ రెడ్డి, వారితో పాటు ఎం.పి.పి దర్శనలా అంజయ్య, బి.అర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ మాజీచిప్పలపెల్లి మహేంద్రనాథ్, పి.ఏ.సి.ఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బాలెంల అరవింద్, బి.అర్.ఎస్ పార్టీ మండల నాయకులు చెరుకు మధు, పోలేపాక అబ్బులు, నాగయ్య డాక్టర్, వెంకన్న మారోజు, సిహెచ్ పరశురాములు, చిగుళ్ల వీరయ్య, కొలుగూరి రాములు, జి సామేలు, పాక మల్లయ్య, దుంపల బిక్షం, పరిపాటి వెంకటేష్,సురేష్, వంగూరి మహేష్, టిఆర్ఎస్ పార్టీ ముఖ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'సభలో మాట్లాడనోనికి.. బహిరంగసభ ఎందుకు ?'



నవతెలంగాణ-భువనగిరి

'ప్రతిపక్ష హెూదాలో శాసనసభలో మాట్లాడని వారు ప్రతిపక్ష శాసనసభ్యులుగా పనికి రారు. శాసనసభలో ప్రజల కోసం మాట్లాడని సన్నాసికి బహిరంగ సభలు ఎందుకు ?' అని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. శివసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో నల్గొండలో జరిగే బిఆర్ఎస్ సభకు ఎవ్వరూ వెళ్ళవద్దని ప్రజలను సబ్బండ వర్గాలను చేతులు జోడించి పూస శ్రీనివాస్ ప్రజలను కోరారు. నాడు తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా తెలంగాణ ద్రోహులకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో శివసేన నాయకులు జ్ఞానేశ్వర్, నమిలే శేఖర్, వాసగోని స్వామి గౌడ్, వాసగోని సత్యనారాయణ, నువ్వుల సతీష్ పాల్గొన్నారు.

యాసంగి సాగుకు నీటి ఎద్దడి

- అడుగంటిపోతున్న భూగర్భజలాలు
- 200 ఫీట్ల లోతుకు పైగా బోర్లు
- చివరి దశలో ఎండిపోతున్న వరిచేలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

నీటి ఎద్దడి మళ్లీ మొదలైంది. గడచిన పది రోజుల్లోనే ఆలేరు మండలంలో దాదాపు 100 బోర్ల వరకు ఆయా గ్రామాలకి అమ్మినట్టుగా విశ్వసనీయ సమాచారం. భుగర్భజలాలు అడుగంటిపోవడంతో దాదాపు 200 నుండి 500 ఫీట్ల లోతు వరకు బోర్లు వేస్తున్నట్టుగా తెలుస్తోంది. మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలోనే గడిచిన పది రోజులల్లో దాదాపు 15 బోర్లు వేశారు. ఒక్కోబోరు 200 ఫీట్లకుపైనే లోతుకు వేస్తున్నారు. అలాగే వ్యవసాయ బావులలో తిరిగి పూడిక తవ్వకాలు మొదలుపెట్టారు. గ్రామంలో గిరిబోయిన పోశయ్య, చౌడబోయిన ప్రభాకరు, చౌడబోయిన ఎల్లయ్య వ్యవసాయం బావులు ఎండిపోవడంతో పుడిక తీశారు. చౌడబోయిన నరసయ్య బావి పూర్తిగా ఎండిపోయింది. దీంతో ఆ రైతు సాగుచేసిన 4 ఎకరాల భూమిలో సుమారు ఎకరంనర పూర్తిగా ఎండిపోయింది. వడ్ల సుదర్శన్ రెండు ఎకరాలు వరి సాగు చేశాడు. ఎకరం ఎండిపోయింది. చౌడబోయిన ఎల్లయ్య మూడు ఎకరాలు వరి సాగు చేశాడు. బోరు బావి ఎండిపోవడంతో మూడెకరాల వరి ఎండిపోతుండడంతో ఆ రైతు



పరిస్థితి దిక్కుతోచని విధంగా ఉంది. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు వేస్తున్నప్పటికీ నీరు మాత్రం పడడం లేదు. ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు మాత్రం అటువైపు చూస్తున్న దాఖలాలు లేవు. నివాసపురంకు దాదాపు రెండు నెలల నుండి వ్యవసాయ పనులు ప్రారంభం అయినప్పటికీ, ఏఈఓ పవన్, ఏవో అంతకుముందు పద్మజ, ప్రస్తుతం దీప్తి, ఏడిఏ ఒక్కసారైనా తొంగి చూడలేదని రైతులు వాపోతున్నారు. శ్రీనివాసపురం గ్రామంలో మొత్తం వ్యవసాయ భూమి 1000 ఎకరాలు ఉంటుంది. తాగు భూమి 600 ఎకరాల వరకు వరి సాగు చేశారు. ఇందులో 200 ఎకరాల వరకు వరి ఎండిపోతుందని రైతులు వాపోతున్నారు.

గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు



శ్రీనివాసపురం గ్రామంలో దాదాపు వేయి ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉంది అందులో 600 ఎకరాల వరకు రైతులు సాగు చేశారు. భూగర్భ జలాలు అడగంటి పోతుండడంతో దిక్కుతోచని పరిస్థితులలో రైతులు అప్పులు తెచ్చి బోర్లు వేస్తున్నారు. గ్రామానికి చెందిన గిరిబోయిన కనకయ్య అప్పుల పాలై మన మూడు ఎకరాల భూమిలో ఒక ఎకరం అమ్ముకొని అప్పులు కట్టాడు.వెంటనే ప్రభుత్వం రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

రైతు సమస్యలపై రైతువేదికల వద్ద వివరణలు ఇస్తాం: ఏడీఏ

ఈ విషయంపై ఏడిఏ వెంకటేశ్వరరావును ఫోన్లో వివరణకోరగా.. రైతు సమస్యలు ఏవైనా ఉన్నా ఏవో, ఏఈవోలు రైతు వేదికల వద్ద రైతులకు చెప్పడం జరుగుతుందని, రైతుల వద్దకు అధికారులు వెళ్లాలని అదేశిస్తానని తెలిపారు.



అంగన్వాడీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రాజపేట

గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు వెంటనే ఇవ్వాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న సమ్మెను జయప్రదం కోరుతూ మంగళవారం రాజపేట మండలం సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న అధ్యక్షతన జరిగింది. అనంతరం సమ్మె పోస్టర్‌ను, నూతన సంవత్సర క్యాలెండర్‌ని అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు రోజు రోజుకు పెంచుతూ పేదలపై బారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె ను గ్రామీణ బంద్ నీ జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశు మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ వరలక్ష్మి,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సంపత్,అంగన్వాడీ యూనియన్ నాయకులు భూలక్ష్మి, శోభ, గౌరమ్మ, సరిత, మిషన్ భగీరథ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్, మహేష్, మల్లేష్, సుజాత పాల్గొన్నారు.

నేడు సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరిరూరల్

నేడు(బుధవారం) సాయంత్రం 4.00 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ కానిస్టేబుల్, ఎక్సైజ్, అగ్ని మాపక, రవాణా, జైళ్ల శాఖలకు సంబంధించి జిల్లాకు చెందిన 438 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్న నేపథ్యంలో వీరందరిని రేపు ఉదయం 9.00 గంటలకు భువనగిరి జూనియర్ కాలేజీ నుండి పది బస్సులలో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే తెలిపారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో అయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ జయకృష్ణ, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. అభ్యర్థులు వెళ్లి, వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నాలుగు సార్లు పొందిన రచయిత డాక్టర్ పెండెం కృష్ణ కుమార్, ఆలేరు పట్టణంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామ సుందరి మాట్లాడుతూ దాత పెండెం కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని, దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందిం చడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించడం అభినందనీ యమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఖాజా అలి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ ఖాజా అలీ హరినాథ్ రెడ్డి వేణు శేఖర్ లక్ష్మమ్మ విజయలక్ష్మి స్వర్ణలత కవిత మీరా వేణు మహమ్మద్ సలీం పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు జకారియా విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-రాజపేట

జాతీయ సైన్స్ దినోత్సవము సందర్భంగా టిఎస్‌సిఓఎస్‌టి, ఇపిటిఆర్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జరిగిన పోటీలో పోయెట్రీ (సేఫ్ వాటర్)లో రాజాపేట మండలం జాల గ్రామంలోని జకారియా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని ముక్కెర మెర్సీ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందారు. విద్యార్థిని, ఉపాధ్యాయురాలిని పాఠశాల యాజమాన్యం బీషప్ జాన్ గొల్లపల్లి, తిమోతి డెక్సర్ గొల్లపల్లిలు అభినందించారు. ఈనెల 25వ తేదీన రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కాపడంపట్ల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తేవాలంటూ మెర్సీ గైడ్ ఉపాధ్యాయురాలు ఉపేంద్రను కోరి సన్మానించారు.

రైల్వే గేట్ ముయడంతో ప్రజల ఇక్కట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని గుండ్లగూడ రైల్వే గేట్ వద్ద గత పది రోజులుగా రైల్వే గేట్ ముయడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జనగామ జిల్లా పెంబర్తి శివారు రైల్వే గేటు దాటి చుట్టూ అదనంగా పది కిలోమీటర్ల దూరం నుండి గుండ్లగూడెం, శివ లాల్ తండా, పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి పని కొరకు ఆలేరు మండల కేంద్రానికి ప్రతినిత్యం రావాల్సి వస్తుంది. కార్లు ఇతర పెద్ద వాహనాలు పెంబర్తి గేటు మీదుగా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పది కిలోమీటర్ల అదనపు దూరం ఆయా గ్రామాల ప్రజలు తిరగాల్సి వస్తుంది. గుండ్లగూడం వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులు చేపట్టాలని పటేల్ గూడెం మాజీ గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి కోరారు. ఆలేరు నుండి పటేల్ గూడెం, గుండ్లగూడెం, శ్రీనివాసపురం, శివలాల్తాండ గ్రామల ప్రజలకు గుండ్ల గూడెం గేటు వద్ద 39వ రైల్వే గేట్ సంబంధిత అధికారులు మరమ్మత్తుల కారణంగా మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి నాలుగ్గా గ్రామాల ప్రజలకు తగిన న్యాయం చేయాలని కోరారు.

మాక్ పోలింగ్ నిర్వహించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ అనంతరం మాక్ పోల్ నిర్వహించినట్లు జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఇవిఎం గోదాములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం యంత్రాల మాక్ పోల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 5 నుండి 12 వరకు ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ నిర్వహించడం జరిగిందని, మంగళవారం 733 కంట్రోల్ యూనిట్లకు సంబంధించి 5 శాతం చొప్పున 37 కంట్రోల్ యూనిట్లకు మాక్ పోల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ మాక్ పోల్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ



జనతా పార్టీ నుండి చందా మహేందర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సోమ రవీందర్రెడ్డి, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కిరణ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేశ్, శ్రీకాంత్, ఇసిఐఎల్ ఇవిఎం ఇంజనీర్లు శ్రీరాములు, చంటి, రాకేశ్ పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం పేదలను పీల్చి పిప్పి చేస్తోంది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్‌లకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ రైతాంగాన్ని, పేద ప్రజలను పీల్చిపిప్పి చేస్తోందని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ, పేదలను మరింత పేదలుగా తయారు చేస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి, మోడీ మెడలు వంచారని రైతుల పోరాటానికి తలవంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ఆలేరు పట్టణంలో నిర్వహించిన ఇంటింటికి సిపిఎం కార్యక్రమం సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు సుభాష్ నగర్, ఆదర్శ నగర్ కాలనీలలో గడపగడపకు తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేదలు తమకు రేషన్ కార్డులు లేవని, అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని, ఇంటి స్థలాలు కావాలని, మురికి కాలువల నిర్వహణ సక్రమంగా లేదని సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి ధూపటీవెంకటేష్, సూద గాని సత్య రాజయ్య, ఘనగాని మల్లేష్ ,మోరిగాడి రమేష్, తాళ్లపల్లి గణేష్ ,భువనగిరి గణేష్, కాసుల నరేష్, చెన్న రాజేష్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ రీజినల్ డైరెక్టర్ కే.నికిల మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ అర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబేడ్స్‌మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు. ఈ రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం టీ జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్య కేంద్రం సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్యాంకుల పథకాలను వినయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ డీజీఎం పీకే మోహన్ దాస్, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి చంద్రశేఖర్, ఆర్బిఐ ఏజీఎం ఎస్ గోమతి, ఆర్బిఐ మేనేజర్ సాయి తేజ రెడ్డి, భువనగిరి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కే రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి అశోక్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

16న సమ్మెను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 జరిగే గ్రామీణ భారత బంధు, పారిశ్రామిక సమ్మె విజయవంతం చేయాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్.జనార్థన్, రైతు సంఘాల రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, మంగ నర్సింహులు, కాంగ్రెస్ కిసాన్ సంఘ్ నాయకులు గాదె సోమిరెడ్డిలు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో టీఎన్జీవో భవనంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆల్ ఇండియా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ళ యాదగిరి రెడ్డి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్యరైతు సంఘం నాయకులు బండ శ్రీను, అరుణోదయ నాయకుడు నమిలే అంజి బాబు, మామిడాల అశోక్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ



సందర్భంగా బిక్ష పతి, జనార్ధన్, కొల్లూరి రాజయ్య, మంగ నర్సింహులు, సోమి రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీయుఎస్ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, ఏఐ కేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, బర్మ బాబు, తమ్మడి అంజయ్య, చిర బోయిన కొమురయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు చిగుళ్ల లింగం,తెడ్డు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో ఫోర్డ్ ఎంఎన్‌సి కంపెనీ వారు, కళాశాల టీఎస్‌కేసి విభాగం సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వహించారు. డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులకు కంపెనీ వ్యవస్థాపకులు కృష్ణ క్రాంతి తేజ ఉద్యోగ అనుమతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అబ్బాస్, శ్రీనివాస్, వెంకటేష్, అంజద్ లను కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ అభినందించారు. ఇంటర్వ్యూలో ఉద్యోగం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది డా సత్యనారాయణ, డా జయపాల్, డా రేవతి, డా హరిత, రాజు, నందకుమార్, మల్లేశం, వెంకటేశం, డా ముత్యాలు, విద్యాసాగర్, మొరిగాడి బాలరాజు, సరిత, అనురాధ, కరుణాకర్ అభినందించారు.



గౌతమ్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గౌతమ్ స్కూల్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుగా తమతమ బాధ్యతలను చక్కగా పోషించారు. ప్రిన్సిపాల్‌గా జశ్విత, ప్రణీత, కరస్పాండెంట్‌గా ధరణి, విద్యాశాఖ మంత్రిగా వైష్ణవి, డీఈఓగా సౌమ్య, ఎంఈఓగా శివాని, కలెక్టర్‌గా అంజలి, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ చిందం గణేశ్వర్, కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిలాని, అక్షిత, భవానీ, సరోజ, మాలతి, వసంత, సరిత, దీపిక, మనోహర్, స్వాతి, రజిని, శ్రీదేవి, అశ్విని, సౌజన్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని తూప్రాన్ పేట, కైతాపురం, ఎల్లగిరి, ఎల్లంబావి, కొయ్యలగూడెం, పీపల్ పహడ్, అల్లాపురం, ఎనగండితండ, ధర్మోజిగూడెం, నేలపట్ల గ్రామాలలో ఎస్ఆర్ఈజీఎస్,హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్ పిఆర్ ఏఈ సందీప్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్ ఎంపీటీసీలు జెల్లా ఈశ్వరమ్మవెంకటేశం, దోసపాటి జ్యోతిజంగయ్యగౌడ్, తడక పారిజాత మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచల శ్రీనివాస్, యాదయ్య,నాగరాజు, దేవేందర్ రెడ్డి, శివ, మల్లేష్, భూపాల్ రెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి, నరసింహా, అరుణ్, అశ్విని, పెంటయ్య జనార్దన్ రెడ్డి, అచ్చిరెడ్డి, జంగయ్య, రాజునాయక్, శ్రీనివాస్ నాయక్, నీలు, శంకర్ నాయక్, మహేష్ నాయక్, నారాయణ, శ్రీహరి, భార్గవ్, శ్రీనివాస్, గుండు మల్లయ్య యాదయ్య నరసింహ, నగేష్ గౌడ్, దేవేందర్ పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక అడ్డాపై దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు హిందీ కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ ఈ నెల 16న ఉదయం భవన నిర్మాణ కార్మికులు గ్రామీణ ప్రాంతంలో బంద్ నిర్వహించి, ఉదయం 10 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డుకు విచ్చేసి పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, నెల్లికంటి నర్సింహా, గుణమోని రాములు, రంగారెడ్డి, మలిగె కృష్ణ పాల్గొన్నారు.

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జిల్లాలోని విద్యార్థులకు స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలను వెన్నెల కాలేజీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి చేయడానికి, వారిలో కాన్ఫిడెన్స్ ని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎల్టా జిల్లా టీంను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎస్. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ రావ్, సెక్టోరియల్ అధికారి పి. లింగా రెడ్డి, కోశాధికారి బి. ప్రభాకర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ బి.అశోక్ రెడ్డి, డా ఎ. వనజ, కార్యక్రమ ఇన్చార్జిలు మెతుకు సైదులు, ఎం. డి మక్సూద్ అలీ, కె. రమేష్ మండల ఎల్టా కన్వీనర్స్, టీచర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలు జిల్లాస్థాయి డ్రామా పోటీలలో మొదటి బహుమతి కొలనుపాక, ద్వితీయ బహుమతి బస్వాపూర్, రెసిడెన్షియల్ పాఠశాలలోబొమ్మలరామారం అడ్డగూడూర్, జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్ పోటీలలో మొదటి బహుమతి బి సాత్విక జడ్పిహెచ్ఎస్ వెల్లంకి ద్వితీయ బహుమతి జె చందన జడ్పిహెచ్ఎస్ జలాల్పూర్, రేసిడెన్షియల్ పాఠశాలలో మొదటి బహుమతిఎ సిరి రెసిడెన్షియల్ అడ్డగూడూరు ద్వితీయ బహుమతి, టి వర్షిత కేజీబీవీ గుండాల గెలుపొందారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com

బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ -తిరుమలగిరి

నల్గొండ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి వేలాది మంది కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు.మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సభకు వెళ్లారు..రి మండలం నుండి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, వార్డు కౌన్సిలర్ పత్తే పురం సరిత, మద్దేలచిన్ని, కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, ఎనగందుల మల్లేశం, గిలకత్తుల నాగరాజు, బర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తి నుండి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గుండ గాని రాములు గౌడ్. నాగారం నుండి మండలాధ్యక్షుడు కల్లెట్ల పెళ్లి ఉప్పలయ్య గుండ గాని అంబయ్య గౌడ్ చిల్లర చంద్రమౌళి. జాజిరెడ్డిగూడెం నుండి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుండ గాని సోమశేఖర్, జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్‌తో పాటు పలు మండలాల నుండి తరలివెళ్లారు.

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ -మోతే



పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి గోపాలరావు కోరారు మంగళ వారం మండల పరిధిలోని సిరికొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్ తండా ప్రధానోపాధ్యాయులు సుంకర సురేష్ ఆ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు అందజేశారు 9.5 ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహము ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను చారి కోటేశ్వరరావు మారయ్య సాజిత్ ఎల్ వెంకటేశ్వరరావు రాంబాబు ఉషారాణి పాల్గొన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కార్మికులు సీఐటీయూలో చేరిక

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగన్న

నవతెలంగాణ-మిర్యాలగూడ



డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఫార్మాస్యూటికల్ పెద్దదేవులపల్లి కంపెనీలో టిఆర్ఎస్కెవికి రాజీనామా చేసి పర్మినెంట్ వర్కర్లు పెద్ద సంఖ్యలో జూలకంటి రంగన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆఫీసులో సీఐటీయూలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కార్మిక కర్షక విద్యార్థి యువజన ఉద్యమాలలో ముందుండి నడిపించేది ఎర్రజెండా యేనన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని గుర్తు చేశారు. నాడు రెడ్డీస్ ల్యాబ్‌లో యూనియన్ పెట్టుటకు ఎన్నో అవంతరాలు సృష్టించిన ఎన్నో నిర్బంధాలు ప్రయోగించిన యాజమాన్యాలను ఒప్పించి యూనియన్ నిలిపిన ఘనత సీఐటీయూకే దక్కిందన్నారు. అన్నా అని పిలవగానే మీ వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పెద్దదేవులపల్లిలో పర్మినెంట్ వర్కర్స్ టీఆర్ఎస్కెవికి రాజీనామా చేసి సీఐటీయూలో చేరారు. యూనియన్ అధ్యక్షులు అంబటి నాగేందర్ మాజీ అధ్యక్షులు జనార్దన్ మరి ఆధ్వర్యంలో కొంతమంది జాయిన్ అయ్యారు ఈ సందర్భంగా జాయిన్ అయినవారు మాట్లాడుతూ ఎరుపంటే కొందరికి భయం భయం కానీ అది కార్మిక వర్గానికి నిలువ నీడనిచ్చే జెండా అని ఆ జెండా కిందికి రావటం సీఐటీయూ కింద పనిచేయటం రంగన్న ఆధ్వర్యంలో చేరటం మాకెంతో ఆనందంతోపాటు నూతన ఉత్తేజం ఉందన్నారు. భవిష్యత్తు ఉద్యమాలకు మా వంతు కర్తవ్యంగా పై కమిటీ పిలుపులకు అనుగుణంగా నడుచుకుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్ అవుతా సైదులు రెడ్డి స్లాబ్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చందనమైన సుధాకర్, రమణ, ఆఫీస్ బేరర్ చామంతి, వెంకటేశ్వర్లు, లింగయ్య, రాములు, సింగం సైదులు రమేష్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో అన్ని టీములు పనిచేయాలి



నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ఎన్నికలలో అన్ని టీములు నిబద్ధతతో పనిచేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో యంసిసి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వివిటి, ఫ్లయింగ్ స్క్వాడ్ లకు పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి యంసిసి వాయలేషన్ టీమ్స్ అన్ని ఎక్స్పెండిచర్ ఎలా బుక్ చేయాలి దానిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనీలుగా విప్పర్ల రమేష్ ,చందా శ్రీనివాసరావు డిఎల్ఎమ్టీసీగా వ్యవహరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యంసిసి టీమ్స్ అన్ని నిబద్ధతతో పనిచేయాలని, చెక్పోస్టుల వద్ద మద్యం మరియు నగదు రవాణా అరికట్టేందుకు టీమ్స్ అన్ని సక్రమంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యంసిసి లో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో చెక్పోస్టుల వద్ద ప్రభుత్వానికి సంబంధించిన వివిధ బ్యాంకులకు సంబంధించిన నగదు రవాణా జరిగేటప్పుడు అట్టి వాహనాలలో బ్యాంకులకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ఉంటుందని ఎస్ఎస్ టి టిములు, ఫ్లైయింగ్ స్క్వాడ్ మొబైల్ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ను పరిశీలించి దానికి సంబంధించిన అన్ని ఆధార పత్రాలు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేయాలని ఏ ఆధారం లేకుండా 50 వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నవారు వెంటనే అట్టి ధనాన్ని సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి తెలపాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సెక్టోరల్ అధికారులు శిక్షణ కొరకు ఈవీఎంలను తరలించేటప్పుడు ఎస్కార్ట్ తో వెళ్లాలని కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ ద్వారా టీముల అందరికీ అందజేసిన పుస్తకాలను వివరంగా చదవాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి అవగాహనతో ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రమేష్,చందా శ్రీనివాస్ వి వి టి ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సిపిఐ(ఎం), సిపిఐ నాయకులు దొడ యాదిరెడ్డి, చిలువేరు అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ, సిపిఐ(ఎం), సీఐటీయూ, ఏఐటియుసి రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మె చేయాలని నిర్ణయించిందన్నారు. గ్రామీణ బందును జయప్రదం చేయాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాసు,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస చారి,రైతు సంఘం నాయకులు కేసిరెడ్డి యాదవ రెడ్డి,, బొమ్మగాని శంకరయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు జనిగల సిఐటియు మండల కో కన్వీనర్ కొంగరు మారయ్య. బొడ్డుపల్లి లాలయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు భద్రగోని వెంకటేశం సుక్క గాలయ్య పొట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కూరేళ్ల విఠలాచార్యకు సన్మానం



నవతెలంగాణ-రామన్నపేట

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలాచార్యను ఆయన స్వగృహంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విఠలాచార్య కృషిని గుర్తించి పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఘనంగా సన్మానించడం ఈ ప్రాంతానికే గొప్ప పేరు ప్రఖ్యాతులు వచ్చాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో టి.యస్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జాఫజల్ బేగ్, వెల్లంకి టి.డి.పి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహ, నాయకులు సిరిగిరెడ్డి నరసింహ రెడ్డి, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


గ్యాస్ ప్రమాద బాధితుడు మృతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన పబ్బు ఐలయ్య ఈ నెల 6వ తేదీ రాత్రి గ్యాస్ పొయ్యి వెలిగించే క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించి వ్యక్తికి అంటుకొని తీవ్రంగా కాలిపోయాడు. వెంటనే అతనిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు. దీంతో అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి మంగళవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల శంకర్సయ్య, మొగిలిపాక రమేష్, బిక్షపతి, నర్సింహ,సత్తయ్య, బిక్షపతి ఉన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్‌కు ఎంపికైన ప్రాజెక్టుల జాబితా విడుదల

నవతెలంగాణ-భువనగిరిరూరల్



2023-24 సంవత్సరానికి గాను యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇన్‌స్పైర్ అవార్డులలో 132 ప్రాజెక్టులు ఎంపిక అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం, ఎన్ఐఎఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము నిర్వహించే ఇన్స్పైర్ అవార్డ్ కార్యక్రమంలో గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో మన యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అర్హత గల 350 ఉన్నత , ప్రాథమికోన్నత పాఠశాలల నుండి గరిష్టంగా 1417 నామినేషన్లను సమర్పించి రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచినట్లు డీఈఓ నారాయణరెడ్డి తెలిపారు. ఈ నామినేషన్లను ఎన్.ఐ.ఎఫ్ ఇండియా, ఢిల్లీ వారు మూల్యాంకనం చేసి అందులో ఉన్న అత్యుత్తమ 132 ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో జరిగే ఇన్స్పైర్ అవార్డు పోటీలకు ఎంపిక చేయడం జరిగిందనీ, ఈ విద్యార్థులందరికీ త్వరలో వారి వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లో రూ.10 వేలు జమకానున్నాయని తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను పూర్వ నల్గొండ జిల్లాల నుండి యాదాద్రి జిల్లాకే అత్యధిక నామినేషన్లు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఎంపిక అయిన విద్యార్థుల ప్రాజెక్టులను తయారు చేసి ఈ సంవత్సరము సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో జరిగే పోటీలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరిక్షల సహాయ కమిషనర్ కె కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్‌లు పాల్గొన్నారు.



సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగ తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రయినేజీల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతానన్నారు. పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరిస్తానని తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యాప్తంగా కోతులు, కుక్కలను పట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, అంతటి విజయలక్ష్మీ, పోలోజు వనజ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, సందగల్ల విజయ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ, నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 16, 17, 18, తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగు 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొను యాదాద్రి జిల్లా క్రీడాకారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను చింతల యువసేన అధ్యక్ష కార్యదర్శులు కుతాడి సురేష్ వల్లపు విజయ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోచ్ కోనేటి గోపాల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి చింతల యువసేన సభ్యులు మోతే మనోహర్, నాగారం నరేష్ పాల్గొన్నారు.



శానిటేషన్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

ఆలేరుటౌన్:పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఔట్సోర్సింగ్ కార్మికులకి మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని కోరుతూ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, పవన్, హరి, స్వరూప, సత్తమ్మ, బలమని, మురళి, పవన్, పుష్ప, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



రైతు శిక్షణా కార్యక్రమం

భువనగిరిరూరల్ : రైతు శిక్షణాకార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మాయిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ డా. బి. అనిల్ కుమార్ మాట్లాడారు. ప్రస్తుత యాసంగి పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు చీడపీడల నివారణకై చేపట్టవలసిన చర్యలను రైతులకు వివరించారు. అదేవిధంగా కె అనిల్ వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత వరి పంటలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలను వివరించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేదా శాస్త్ర విభాగం శాస్త్రవేత్త కే మమత, కౌన్సిలర్ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ రైతులు, రావీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ చరమంద రాజుకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్:హుజూర్నగర్ నియోజకవర్గం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సిఐ చరమంద రాజును టీపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ భాష ఆధ్వర్యంలో మంగళవారం సీఐ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐ చరమందరాజు గతంలో మఠంపల్లి ఎస్సైగా పనిచేసి రాజకీయ లకు అతీతంగా మంచి పేరు తెచ్చుకున్నాడని ,తిరిగి సీఐగారావడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య ఎంఏ అబ్దుల్ ,మజీద్ సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య జంజీరాల సైదులు ,లచ్చిమల్ల నాగేశ్వరరావు ,పోతుల జ్ఞానయ్య ,గొట్టేముక్కుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో బందుకు సహకరించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు న్యూడెమోక్రసీ నాయకులు పోరండ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ఎస్ఐ రాంబాబుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమ్మె శాంతియుతంగా ఎటువంటి అగ్రైతాలకు తావు లేకుండా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసాని వెంకటేశ్వర్లు బత్తిని వెంకటయ్య లింగయ్య కృష్ణ వీరమల్లు లింగయ్య తదితరులు పాల్గొన్నారు

హుజూర్‌నగర్‌టౌన్: ఈనెల 16న అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ నాయకులకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, పచ్చిపాల ఉపేందర్ , చింతకాయల రాము, సలిగంటి జానయ్య, చింతకాయల పర్వతాలు, మేకపోతుల వీరబాబు ,పల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.:

అర్వపల్లి : ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిలభారత రైతు సంఘం నాయకులు , సీపీఐ(ఎం) నాయకులుపిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా నిర్వహించినప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ రైతులకు నల్ల చట్టాలు తీసుకువచ్చి కనీసం గిట్టుబాటు ధర లేకుండా చేస్తుందన్నారు . ఈ కార్యక్రమానికి మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఆపార్టీ మండలం కార్యదర్శి వజ్జె శ్రీను, ఎంసీపీఐ



నియోజకవర్గం ఇంచార్జి ఈదుల వీరపాపయ్య, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్. సిపిఐఎం నాయకులు నిమ్మనగోటి, అబ్బులు, సంపతి వెంకన్న పగిడిమర్రి శేఖర్,పివై ఎల్ జిల్లా నాయకులు వేముల గణేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఈ నెల16న జరిగే భారత్ గ్రామీణ బంధు సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఏఎస్‌కేయూ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వాణిజ్య వ్యాపార సంస్థలకు పిలుపునిచ్చింది. మంగళవారం కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించి అనంతరం పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు .అక్కడజరిగిన సమావేశంలో నాయకులు ఒక్క వంతుల కోటేశ్వరరావు పల్లె వెంకటరెడ్డి కంబాల శ్రీనివాస్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులకు నష్టాన్ని కలుగజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు , సీపీఐ(ఎం) నాయకులు, దుగ్గి బ్రహ్మం శీలం శ్రీను పోతన బోయిన హుస్సేన్ పిన్నపురెడ్డి వెంకటరెడ్డి పోటు లక్ష్మయ్య, గుండు వెంకటేశ్వర్లు ,కామల్ల నవీన్ వట్టపు సైదులు పులిచింతల అంజిరెడ్డి ,జక్కుల రమేష్ మల్లయ్య ,కాకి అజయ్, నూకల చంద్రం ,చింతకాయల రాము రామిరెడ్డి ,మామిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం స్థానిక అమరవీరుల భవనంలో చింతకుంట్ల వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో మంచినీటి సమస్యలతో ప్రజలు బోర్లు, బావులు, గ్రౌండ్ వాటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత అధికారులు, స్పెషల్ అధికారులు, గ్రామాలలో పర్యటన చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 16న జరుగు గ్రామీణ బందును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌కె కాశీం, రాములు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-చింతలపాలెం



రాష్ట్రస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ సంబంధించిన స్థలాన్ని హుజూర్‌నగర్ ఆర్డిఓ ఎన్ జగదీశ్వర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డీఈవో అశోక్ పరిశీలించారని తాసీల్దార్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, డీఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈనెల 16 నుండి 19 వరకు రాష్ట్రస్థాయి 33వ సబ్ జూనియర్ టోర్నమెంటుకు గ్రౌండ్, వసతి రూములు పరిశీలించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని, ఇక్కడికి వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల ఎంఈఓ సైదా నాయక్, ఆర్ఐ సైదా, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామచంద్ర గౌడ్, నామ నరసింహారావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మోర్తాల నాగిరెడ్డి, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ట్రెజరర్ మోర్తాల వెంకటరెడ్డి, క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్, జాతీయ కబడి క్రీడాకారుడు రామసాని రమేష్, రిటైర్డ్ పిడి వీరన్న, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు శ్రీనివాస రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీ నెంబర్ రమేష్ బాబు, మాతంగి సైదులు, పళ్ళ శీను, దొంగల సైదులు, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, బిచ్చాలు పాల్గొన్నారు.

జిల్లా సహకార అధికారిగా పద్మ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పనిచేసిన జిల్లా సహకార అధికారి ఎన్ శ్రీధర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతనముగా బదిలీపై వచ్చిన ఎస్. పద్మ జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా సహకార కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది గౌరవప్రదంగా ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

మంత్రి చొరవతో గ్రామాలభివృద్ధి



నవతెలంగాణ-పాలకీడు

మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి చొరవతో పాలకీడు మండలంలో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జెడ్పీటీసీ మలోతు బుజ్జి మోతీలాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చొరవ చూపి ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు మంజూరి చేయించడంతో పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ బూశిపల్లి వెంకటరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, ఇంజం నరేందర్ రెడ్డి, మంద సైదులు, సంద్ర వెంకన్న, కసిరెడ్డి వెంకటరెడ్డి, మల్గిరెడ్డి సైదిరెడ్డి, మల్గిరెడ్డి నాగిరెడ్డి, బూరబోయిన శ్రీను, చింతలచెరువు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో కృష్ణాజిల్లాల హక్కులను సాధన కొరకు మంగళవారం చేపట్టిన బహిరంగ సభకు ,ఆలేరు మండల ,పట్టణం నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com

నల్లగొండ అభివృద్ధికి కేసీఆర్ చేసింది శూన్యం



నవతెలంగాణ-మర్రిగూడ

నల్లగొండ అభివృద్ధికి గత పదేండ్లలో కేసీఆర్ చేసింది శూన్యమని మండలకేంద్రానికి మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేవలం రాజకీయ లబ్ది కోసమే కృష్ణాజల్లాల పరిరక్షణ అంటూ డ్రామాలు ఆడుతున్నాడన్నారు. కేవలం కేసీఆర్ తన కేడర్ ను కాపాడుకోవడం కోసమే నల్లగొండ సభ తప్ప వేరే ఉద్దేశం ఏమీ లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సత్తిరెడ్డి,సిరిపంగి శ్రీనివాస్, మారగొని మల్లేష్,దామెర సత్తయ్య,లపంగి కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

అధికారుల బదిలీల్లో బీసీ అధికారులపై వివక్ష చూపడం సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ అధికారులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం లేఖ ఇటీవల జరుగుతున్న అధికారుల బదిలీల్లో బీసీ అధికారులపై తీవ్ర వివక్ష చూపుతూ అన్యాయానికి గురిచేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు..కేవలం ఒక వర్గానికి చెందిన అధికారులకు మాత్రమే ప్రాధాన్యత గల పోస్టులలో అవకాశం కల్పిస్తు, నీతి నిజాయితీ ప్రతిభ ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన అధికారులకు మాత్రం అప్రధాన్యత గల పోస్టులలో నియమిస్తు వివక్ష చూపుతున్నారని అన్నారు..మంత్రులు,ఎమ్మెల్యే పైరవీ,సిఫార్సులతో పోస్టింగులు అనేది కాకుండా వారి ప్రతిభ సీనియారిటీ,నిజాయితీ ఆధారంగా పోస్ట్ లను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు లేఖలో విజ్ఞప్తి చేసినట్లు లింగంగౌడ్ పేర్కొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

వస్తువుల ఎగుమతి, దిగుమతి చేయటం లో కీలక పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న జరిగే సమ్మెలో హమాలీ కార్మికులు పాల్గొనాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూర్ మండలం నెమ్మికల్ గ్రామంలో హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం పిడుగు శ్రీను



అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెరుగు తున్న ధరల అనుగుణంగా ఎగుమతి,దిగుమతి రేట్లు పెంచాలని అన్నారు. ప్రజలకు వస్తువులను చేర వేస్తూనే ఆర్థిక అభివృద్ధి లో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు. మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, హమాలి నాయకులు చెరుపల్లి శ్రీను, మోరపాక అబ్బయ్య, జైల్ సింగ్, పూసల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల టెండర్ కోల్పోయామంటూ మహిళ ఆవేదన

నవతెలంగాణ-మిర్యాలగూడ



అధికారుల జాప్యం, నిర్లక్ష్యం వలన కోర్టుకు పోయి ఆదేశాలు తెచ్చుకున్నప్పటికీ తమకు టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందని మిర్యాలగూడ పట్టణానికి చెందిన గజ్జి అమృతవల్లి ఆరోపణలు వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పౌరసరఫరాల ఎం ఎల్ ఎస్ పాయింట్ స్టేజి 1,2 టెండర్లలో పాల్గొనెందుకు వచ్చిన తమను రేషన్ డీలర్ బంధువులు పాల్గొనే అవకాశం లేదంటూ అధికారులు అడ్డు చెప్పారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించిన తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ చివరి రోజు వరకు అధికారులు జాప్యం చేశారని దానివలన కాంట్రాక్ట్ టెండర్ దక్కించుకునే అవకాశం లేకుండా పోయిందని గజ్జి అమృతవల్లి ఆవేదన వ్యక్తం చేశారు. 1983 నుండి1993 వరకు తన భర్త గజ్జి మధు రేషన్ డీలర్ గా పని చేస్తూనే స్టేజ్ వన్,స్టేజ్ టు కాంట్రాక్టర్ గా టెండర్ల లో పాల్గొన్నారు. తమ కుటుంబం పై అక్కసు తో ఇతర కాంట్రాక్టర్లు కొందరు 1994లో రేషన్ డీలర్లు, కుటుంబ సభ్యులు కాంట్రాక్టు టెండర్లలో పాల్గొనే అవకాశం లేదంటూ అప్పటి అధికారు లను మచ్చిక చేసుకొని నిలిపివేశారు అన్నారు. దీనిపై తమ కోర్టును ఆశ్రయించగా ఈనెల 7వ తారీఖున హైకోర్టు డీలర్లు వారి కుటుంబ సభ్యులు టెండర్లో పాల్గొనే అవకాశం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని, అట్టి ఆదేశాల ప్రతులను సంబంధిత అధికారులకు అందజేసినప్పటికీ, టెండర్ల చివరి రోజు అయిన 9వ తేదీ వరకు మభ్యపెట్టి, చివరి రోజు టెండర్లు వేసుకోవాలని తెలిపారని కానీ చివరి రోజు టెండర్ల కోసం జనాలు ఎక్కువగా ఉండటంతో క్యూ లైన్ లో నిలుచున్నప్పటికీ సమయం దాటిపోవడంతో టెండర్ దాఖలు చేసే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎమ్, ఎల్ ఎస్ పాయింట్ స్టేజి వన్ స్టేజి 2లకు నిర్వహించిన టెండర్లను రీ కాల్ చేసి తిరిగి కొత్తగా టెండర్లు పిలవాలని కోరారు.

సివిల్ సప్లై స్టేజ్ టు కాంట్రాక్ట్ టెండర్ల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది

నవతెలంగాణ-మిర్యాలగూడ



పాత కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తూ అధికారులు ఏకపక్షంగా చేసిన పౌర సరఫరాల శాఖ స్టేజ్ టు టెండర్ల ప్రక్రియను రద్దు చేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించాలని కూరెళ్ళ శివశంకర్,కూరెళ్ళ వెంకటచారి, కుమ్మరి సందీప్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను పూరసరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ 2 కాంట్రాక్టర్ కోసం టెండర్లను ఆహ్వానిస్తూ ఈ నెల ఒకటో తారీఖున పేపర్లో ప్రకటన ఇచ్చిన అధికారులు చివరి తేదీ 9వ తారీకుగా పేర్కొన్నారన్నారు. టెండర్లపై విస్తృత ప్రచారం చేయని అధికారులు, పాత కాంట్రాక్టర్లకి లబ్ధి చేకూర్చేలా కఠిన నిబంధనలు పెట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 ఎంఎల్ఎస్ పాయింట్లు ఉండగా గతంలో ఒక్కో ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ టు టెండర్ కోసం 10 నుండి 20 వరకు దరఖాస్తులు వచ్చేవని, కానీ అధికారుల తీరు వలన జిల్లావ్యాప్తంగా ఉన్న ఎనిమిది ఎం ఎల్ ఎస్ పాయింట్ల కోసం కేవలం 20 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు.దీనివలన ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయింది అన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి, టెండర్లు రీకాల్ చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించి తిరిగి టెండర్ల ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యార్థుల సమస్యలపైన యాదాద్రి భువనగిరి డీఈవో నారాయణ రెడ్డి, ఏడి ప్రశాంత్‌రెడ్డిలకు వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నారన్నారు. ఫీజులు కట్టలేదని ఎండలో నిలబెడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పెడచెవ్విన పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, బస్సు ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థుల విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. ప్రవేట్ స్కూల్‌లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో అలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చిత్రలేఖనంలో బ్రిలియంట్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



విద్యార్థుల్లోని శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రతిభను వెలికి తీసేందుకుపోటీలు ఉపయుక్తంగా ఉంటాయని, బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ అయినటువంటి నక్క కృష్ణయ్య అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బచ్‌పన్ హై స్కూల్లో పర్యావరణ పరిరక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో' సుస్థిర భవిష్యత్తుకు విజ్ఞాన శాస్త్రం అనే అంశంలో చిత్రలేఖన విభాగంలో బ్రిలియంట్ స్కూల్ కి చెందిన బి జషశ్విని ప్రథమ బహుమతి గెలుపొందినట్లు జిల్లా సైన్స్ అధికారి భరణి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ శ్రీనివాస్, పోరెడ్డి రంగయ్య, జయలక్ష్మి ,నరసింహ చారి,రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు. ఇందుకుగాను స్కూల్ ప్రిన్సిపాల్ మరియు హమీద్, రాణి రాజు శ్రీశైలం, మాధవి, మాధవి పాఠశాలలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు అభినందించారు.



గ్రంథాలయానికి కంప్యూటర్లు, సీసీ కెమెరాల బహుకరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో 18 సంవత్సరాలుగా యువకులు నిర్వహిస్తున్న స్వచ్ఛంద గ్రంథాలయానికి గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులైన గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ నక్కిర్తి రామాచారి వారి తల్లిదండ్రులైన నక్కిర్తి లక్ష్మీనారాయణ-సత్తెమ్మల జ్ఞాపకార్థం గుండ్రాంపల్లి గ్రంథాలయానికి మంగళవారం 70 వేల రూపాయల విలువైన కంప్యూటర్, ప్రింటర్, సీసీ కెమెరాలు వారి సోదరుడు తెలంగాణ ఉద్యమకారులైన నక్కిర్తి శ్రీనివాసచారి, పీ సోమిరెడ్డి ద్వారా గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అనుముల శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ గ్రంథాలయాల ఏర్పాటుకు గుండ్రంపల్లి గ్రంథాలయం స్ఫూర్తినిస్తుందని నక్కిర్తి శ్రీనివాస్ చారి కొనియాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు వెల్లంకి లక్షణాచారి,అంతటి శివలింగం, గోపగోని శ్రీనివాస్, స్థానిక నాయకులు దుబ్బ కుమార స్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల రామచంద్రం, బత్తుల వెంకటేశం, గరిషె చిట్టిబాబు నక్కిర్తి అంజయ్యాచారి, వెల్లంకి విజయకుమార్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-అర్వపల్లి



చలో నల్లగొండ కేసీఆర్ భారీ బహిరంగ సభకు మండల కేంద్రంలోని మండల పరిధిలో వివిధ గ్రామాల నుండి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్, ఎ పీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్,. జెడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్,.బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు

.నాగారం : నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జంగు సైరన్ మహాసభకు మండల కేంద్రం , బంగ్లా నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్ళిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన మల్లేష్ వేణుగోపాల్ రెడ్డి మసూదన్ రెడ్డి వెంకన్న సోమిరెడ్డి జలంధర్ శ్రీనివాస్ రెడ్డి నరేష్ సురేష్ గణేష్ తదితరులు ఉన్నారు.

చిట్యాలటౌన్:నల్లగొండలో మంగళవారం బీఆర్ఎస్ నిర్వహించే కేసీఆర్ భారీ బహిరంగ సభకు చిట్యాల మున్సిపాలిటీతో పాటు, మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృష్ణా నదిపై ప్రాజెక్టుల పెత్తనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం చేతుల్లో పెట్టిందని, తెలంగాణను మళ్లీ ఎడారిగా మారొద్దంటే మన నీళ్లు, హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని, నల్లగొండలో కెసిఆర్ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం అంటూ జైతెలంగాణ నినాదాలతో బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు. బహిరంగ సభకు వెళ్లిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లపు బుద్ధుడు, శేపూరి రవీందర్, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు తదితరులు ఉన్నారు.

కన్నుల పండువగా బ్రహోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం కన్నుల పండుగగా ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం అష్టబంధన సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి మాజీ జెడ్ పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి హాజరై ప్రత్యేక పూజులు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. గ్రామానికి చెందిన కర్నాటి పాపిరెడ్డి, అరుణ దంపలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ, గ్రామస్థులు మాజీ జెడ్ పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డిని, మహాఅన్నదాన కార్యక్రమ దాత కర్నాటి పాపిరెడ్డి, అరుణ దంపతులను ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కర్నాటి నర్సింహమ్మా రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మండలయూత్ అధ్యక్షులు కిలారి మురళి కృష్ణ యాదవ్, కర్నాటి మధు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్మశాన వాటికలో మౌలిక వసతులు కరువు

ఆలేరుటౌన్ :ఆలేరు మున్సిపాలిటీలో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రధాన శ్మశాన వాటికలో మౌలిక వసతులు కరువయ్యాయి. స్నానపు గదులు, దహన వాటిక ఉపయోగంలోకి రాకుండానే ముళ్ళ పొదలతో నిండి శిథిలమైపోయాయి. రెండు సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మిస్తున్న దహన వాటికలు స్నానపు గదులు వేచి ఉండు గదులు పూర్తికాకుండా అసంపూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా దాహన సంస్కారాలకు వచ్చే వారికి కంకర రోడ్డుతో నడవలేని పరిస్థితి ఉంది. ఇక్కడ వచ్చిన వారికి వేచి ఉండే గదిలో బల్లలు లేక ఎండలో నిలబడాల్సి వస్తుంది. స్నానపు గదులు పూర్తి కాకపోవడంతో నీటి సౌకర్యం లేక ట్యాంకర్ ద్వారా నీరు తెప్పించుకుని ఆరు బయట స్నానమాచరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది మహిళలకు ఇబ్బందికరంగా మారిందని స్థానికులు బందెల సుభాష్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పర్రెగడ్డ, పెద్దవాగు స్మశాన వాటికలో సైతం ఎలాంటి మౌలిక సౌకర్యాలు వేవు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేని పక్షంలో స్థానికులతో కలిసి మున్సిపల్ ఆఫీస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానికులు హెచ్చరించారు.

ఖైని కోసం హత్య చేసిన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

ననవతెలంగాణ-మిర్యాలగూడ

మద్యం మత్తులో ఖైని కోసం ఓంప్రకాష్ గుప్తా అనే వ్యక్తిని హత్య చేశాడన్న ఆరోపణలు రుజువు కావడంతో నిందితుడు రఘనందన్ రాంకు యావజ్జీవ కారాగార శిక్ష ఐదు వందల జరిమానా చెల్లించని పక్షంలో 6నెలల సాధారణ శిక్ష విధిస్తూ మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి. వేణు మంగళవారం తీర్పునిచ్చారు. మిర్యాలగూడ పోలీస్ సర్కిల్ వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కూలీలుగా పని చేస్తున్న ఝార్ఖండ్ రాష్ట్రం బిసుంపూర్ గ్రామానికి చెందిన రఘునందన్ మద్యం సేవించే సందర్భంగా బీహార్ రాష్ట్రం నవ రోటా గ్రామానికి చెందిన నిందితుడు ఓంప్రకాష్ గుప్తాతో పరిచయమైంది. 25 ఏప్రిల్ 2023న ఇద్దరు ప్లాంట్ సమీపంలో చెట్టు కింద మద్యం సేవిస్తూ రఘునందన్ రాం ఖైని తింటుండగా గుప్తా తనకు కూడా ఇవ్వాలని కోరగా ఇవ్వకపోవడంతో రాయితో తలపై కొట్టడంతో రఘునందన్ మరణించాడు. 26 ఏప్రిల్ 2023న కూలీల మేనేజర్ ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అప్పటి రూరల్ సిఐ ఎం. సత్యనారాయణ దర్యాప్తు జరిపారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి ఎం. మనోహర్ రెడ్డి వాదించగా ఎస్ఐ ఇ. రవికుమార్, కోర్టు పీసీలు ఎండి. యునస్, సిహెచ్. సైదులు ప్రాసిక్యూషన్ సహకరించారు.

10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండలంలోని 10వ తరగతి విద్యార్థులకు కార్నర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌లు పిల్లలు ఎలా చదవాలి, పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలే అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తుర్కపల్లి, దత్తాయపల్లి, వాసాలమర్రి ,గంధ మల్ల, ములకలపల్లి ,వీరారెడ్డిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సత్యం, బాలమని, శ్రీదేవి, దాసు, జైనులవుద్దీన్, నాగరాజు పాల్గొన్నారు.

4రైటప్ః విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పాదరక్షలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మంగళవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయంత్‌కుమార్, డాక్టర్ సౌజన్యలు 633 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. అనంతరం విద్యార్థులకు నాలుగు లక్షల 44వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, వైద్యులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ పరీక్షలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కుంకుడుపాముల గ్రామ గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ పరీక్ష, చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50 పశువులను పరీక్షించి సమస్యలను గుర్తించి నివారణకు అవసరమైన వైద్యం అందించామని, 20 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించామని పశుగణాభివృద్ధి సంస్థ రామన్నపేట ఏడి సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించగలరని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు శాంతి బాబు, శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ ఏనుగు పుష్ప వెంకట్ రెడ్డి, జై వివో శ్రీనివాస్, నరేష్, వి ఐ ఓ యాదయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ మర్రి మహేష్, గోపాల మిత్రులు దోమల ముత్తయ్య, నరసింహ, మల్లేష్, సురేష్, రైతులు తదితర రైతులు పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ శివారులో ఈనెల 21,22,23 తేదీలలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలని, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్స్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఈరసారాపు యాదగిరిగౌడ్‌లని కలిసి కొలనుపాక మేడారం జాతరకు రావాల్సిందిగా ఎస్ఎస్ఎస్ఏ డెవలపర్స్ చైర్మన్ దండంగి శేషాద్రి నాయుడు, శ్రీధర్‌చారిలు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ఏ డెవలపర్స్ చైర్మన్ దండంగి శేషాద్రి నాయుడు, శ్రీధరా చారి, అమృతం బాలరాజు. వినయ్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉట్కూరి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా సీఐగా రాఘవరావు

నవతెలంగాణ-హాలియా

హాలియా నూతన సీఐగా రాఘవరావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన గాంధీ నాయక్ మహ బూబ్ నగర్ జిల్లాకు బదిలీ కాగా శాలిగౌరారం సీఐ గా పనిచేస్తున్న రాఘవరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో మోత్కుపల్లి మైసమ్మ ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి 50 కిలోలబియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటే బాల మల్లేశం, మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, సీతాల వీరయ్య, పాల చైర్మన్,కాలే నరసింహులు, జూకంటి వీరయ్య, కాడారు బాలయ్య, రాసమల్ల భాస్కర్ భూపతి యాదగిరి, బొమ్మగాని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఎదగాలనే స్ఫూర్తికి స్వపరిపాలన దోహదం

నవతెలంగాణ-రామన్నపేట

విద్యార్థులు ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవంలో ఉత్సాహంగా పాల్గొనడం వలన, సమాజంలో మంచి స్థాయికి ఎదగాలనే స్ఫూర్తి కలుగతుందని మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి అన్నారు. మండలంలోని మునిపంపుల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చదువుతోపాటు విద్యార్థులంతా సాంస్కృతిక కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు కంచిరవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, అనిల్ కుమార్, వనజాత, ఉమ పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా నాని, జిల్లా కలెక్టర్ గా వర్షిత, జిల్లా విద్యాధికారిగా మనోహర్, మండల విద్యాధికారిగా మణిచందన్, ప్రధానోపాధ్యాయులుగా అఖీరానందన్, ఉపాధ్యాయులుగా పవన్, నక్షత్ర, నివేదిత, తరుణ్ సందేశ్, ప్రణవి, వెన్నెల తదితరులు పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.

చేనేత నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం తడక రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా పోచంపల్లి పద్మశాలి మహాజనం సంఘ అధ్యక్షులు సీత శ్రీరాములు శ్రేష్ఠ చిట్టిపోలు శ్రీనివాస్ బడుగు దానయ్య భారత వాసుదేవ్ శ్రీ కస్తూరి సుదర్శన్ సూరేపల్లి రమేష్ రాపోల్ శ్రీనివాస్ గంజి యుగంధర్ అంక మురళి ఎన్నం శివకుమార్ మరియు సంఘ సభ్యులందరికీ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా కర్నాటి బాలరాజు, అధ్యక్షులుగా భారత లవ కుమార్, ఉపాధ్యక్షులుగా ఈ పూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ ప్రధాన కార్యదర్శిగా ముసునూరి నరసింహ సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, సీత సుధాకర్, కోశాధికారిగా మంగళపల్లి రమేష్, భ,రత రఘుపతి సభ్యులుగా వనం శంకర్ సత్యనారాయణ, భాస్కర్, కృష్ణ, శ్రీనివాస్ , నరేష్, భాస్కర్‌ను ఎన్నుకున్నారు,

సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలో రేణిగుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు కార్యక్రమం బుధవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషములకు రేణిగుంట, బేగంపేట, నర్సాపురం, రాజాపేట గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం ఉదయము ఎనిమిది గంటల 8:30 నిమిషములకు స్వామి వారిని, పరివార దేవతల మూల విరాట్టుల గ్రామోత్సవం ప్రారంభించడం జరుగుతుంది.

ఘనంగా ధన్వంతరి హెూమం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల పరిధిలోని ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో మంగళవారం ధన్వంతరి హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంట ఆరాధన, ధన్వంతరి విగ్రహ అభిషేకం అనంతరం ధన్వంతరి హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య విమల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు వెన్న కూచి రమాకాంత్ శర్మ, సాయి రామకృష్ణ శర్మ ,రామానంద శర్మ, సాయి రామ శర్మ, రాఘవాచారి, తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం కలపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎనగాళ్ల రాజప్ప, పల్లపు,మల్లేష్ ,ఉడుత మైసయ్య, కూర రాములు, మల్యాల గండయ్య, జి శివ, పి వెంకటేష్,పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న జ్ఞాన ప్రకాష్ రావు నల్లగొండకు బదిలీ కాగా ఆయన స్థానంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున హరిత దేవి ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. వారిని ఎంఈఎఫ్ మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఖలీల్ జూనియర్ అసిస్టెంట్, అంకురి విజయ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, రామ్ గొల్ల శ్రీనివాస్ మాదిగ, పి సమ్మయ్య మాదిగ, కార్యాలయ సిబ్బంది, కవిత, మంగమ్మ పాల్గొన్నారు.

సింగారం పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని సింగారం పాఠశాలలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు పెద్ది సిద్దయ్య స్నాక్స్ పంపిణీ చేశారు. తన 61వ, వివాహ దినోత్సవం పురస్కరించుకొని ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కాసేపు గడిపి స్నాక్స్ పంపిణీ చేయగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ పెద్ది సిద్దయ్యకు శుభాకాంక్షలు చెప్పారు.

మండలంలో అక్రమంగా కలప దందా..!

- వాల్టా, సమాచార హక్కు చట్టానికి తూట్లు
- యాథేచ్ఛగా కలప రవాణా
- రోజు లక్షలు దండుకుంటున్న వైనం
- అడిగిన మీడియా పై దాడికి దిగుతున్న కలప వ్యాపారులు



నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోరోజు అక్రమ కలప రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కొంతమంది కలప వ్యాపారులు అక్రమ సంపాదన ధ్యేయంగా ఇష్టారీతిగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు,టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. పెద్దవూర మండల పరిధిలోని కోదాడ జెడ్చర్ల జాతీయ రహదారిపై బట్టుగూడెం వెళ్లేదారిలో కొత్త బ్రిడ్జి వద్ద గత నెల రోజులుగా అక్రమ కలప రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కొంతమంది కలప వ్యాపారులు అక్రమ సంపాదన ధ్యేయంగా ఇష్టారీతిగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు,టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొంతమంది అటవీ అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని వాల్టా చట్టానికి చరమగీతం పాడుతున్నారు. పెద్దవూర, తుంగతుర్తి రేంజి పరిధిలో వేలాది చెట్లు ఇటుక బట్టీలకు సామిల్ టింబర్ డిపోలకు తరలిస్తూ ఇల్లీగల్ దందా నడుపుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అడవులు, హరితహారం కు సంబంధించిన మొక్కలు వీరి కంటినపడితే ఖతమైనట్లుగానే వ్యవహరిస్తున్నారు.

-పెద్దవూర రూరల్ మండలంలో ముఖ్యంగా రోజుకు పదుల సంఖ్యలో లారీలు ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని కలపను అక్రమ వ్యాపారులు తరలిస్తున్నారు. ఒక ట్రాక్టర్ కలప విలువ సన్న కర్ర, సుభాబులు, వేపే, జామాయిల్ కలప అయితే రూ. 15 నుంచి రూ.20 వేలు, లారీ కలప 30నుంచి 40 పలుకుతుంటే, పెద్ద పెద్ద దుంగలు వంటి కలప అయితే సుమారు రూ. 30 నుంచి రూ.50వేలు పలుకుతున్నట్లు సమాచారం. ఈ కలప వ్యాపారంలో అత్యధికంగా వేప, తుమ్మ, వేపే సుభాబులు, జామాయిల్ వంటి చెట్లకలపను నరుకుతూ ప్రతిరోజు తెల్లవారుజామున,రాత్రి వేళల్లో లారీలు,ట్రాక్టర్లలల్లో వ్యాపారం చేస్తుండడం గమనార్హం. ఇంత జరుగుతున్న అటవీ అధికారులు అటువైపు చర్యలు తీసుకోకపో వడంపై పలు అనుమానాలు తావిస్తోంది.

-తప్పుడు బిల్లులు సృష్టించి అక్రమ వ్యాపారం

కొంతమంది సామిల్ డిపోలు నిర్వహిస్తున్న వ్యాపారులు తప్పుడు బిల్లులను సృష్టించి అక్రమ వ్యాపారులతో తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా అన్న చందంగా కొనసాగిస్తున్నారు.రోజుకు 50, వేలు రూపాయలు ఈ కలపవల్ల అక్రమ వ్యాపారం నడుస్తుందని చర్చ జరుగుతుంది.పెద్దవూర మండలం లో 05, తిరుమల గిరి సాగర్ మండలం లో 06,అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని చెక్ పోస్టు వద్ద 05 ఇటుక బట్టీలకు ఈ కలప తరలడంతో బట్టి ప్రాంతంలో ఉన్న ప్రజలు ఆ పొగకు లేనిపోని రోగాలు కొని తెచ్చుకుని ఆసుపత్రి పాలవు తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీల వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఊరు శివారు ప్రాంతాల్లో నిర్వహించవలసిన ఇటుక బట్టీలను ఊళ్ళలోనే ఏర్పాటు చేయడంతో వాయు కాలుష్యం పెరిగి ప్రజలను రోగాల బారిన పడేందుకు బట్టి నిర్వాహకులు ప్రత్యక్ష కారకులవుతున్నారు.పెద్దవూర మండలం బట్టుగూడెం వెళ్లే దారిలో జనావాసాల మధ్య అనుమతులు లేకుండా ఇటుక బట్టి నడుపు తున్నా అధికారులు కన్నెత్తియినా చూడడం లేదు.ఇకనైనా వాల్టా చట్టం ప్రకారం చెట్లను నరికి వ్యాపారం చేసే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-2002 వాల్టా చట్టం నిబంధనలు..

ఏ-కేటగిరి చెట్లు ఐన గానీ, సంబంధిత డీఎఫ్ ఓ దగ్గర అనుమతి తీసుకోవాలి. మినహాయింపు ఉన్న చెట్లు అయితే సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే చెట్టు కొట్టడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. డీఎఫ్ఓ అనుమతి ఇచ్చేముందు నిబంధనలు పరిశీలించాలి. పట్టా భూములలో చెట్లు ఉంటే ఒక విధమైన అనుమతులు ఉంటాయి. అటవీ భూములలో చెట్లు ఉంటే ఒక విధమైన అనుమతులు ఉండాలి.ఎలాంటి అనుమతి లేకుండా చెట్లు కొట్టిన కేసు నమోదు చేస్తారు.కానీ అవేమి జరగడం లేదు.

-5వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా

అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా కలప రవాణా చేస్తే కలపను బట్టి 5 వేలనుంచి 50 వేల వరకు జరిమానా విధిస్తారు. కొట్టిన చెట్లను మరొక చోటకు తరలించకూడదు. మండల స్థాయిలో చట్టం అధికారిగా మండల రెవెన్యూ(ఎమ్మార్వో) అధికారి ఉంటారు. డివిజనల్ స్థాయిలో డివిజనల్ రెవెన్యూ అధికారి (ఆర్డీవో) ఉంటారు. ఇంటి ఆవరణలో ఉన్న చెట్లను, పొలంలో ఉన్న చెట్లను కొట్టాలంటే అనుమతి తప్పనిసరిగా డీఎఫ్ఓ నుంచి తప్పనిసరిగా తీసుకోవాలి.కానీ ఎలాంటి అనుమతులు లేకుండా కలప అక్రమంగా రవాణా చేస్తున్న అటవీ శాకాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చర్చ జరుగుతుంది.హరితరణ్యం లో భాగంగా చెట్లను పెంచాలని ప్రభుత్వం చెపుతున్నా పచ్చని చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోక పోవడం ఏందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవిన్యూ, అటవీ శాఖా ధికారులు అక్రమంగా కలప రవాణా చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-గవర్నమెంటే ఎగ్జమ్టెడ్ ఇస్తుంది.. మాకు సంభందం లేదు.. నాగార్జున సాగర్ ఎఫ్డీ ఓ సర్వేశ్వర్

జామాయిల్, వేపే, సుభాబులు, తుమ్మ చెట్లకు ప్రభుత్వమే ఎక్జమ్టెడ్ ఇస్తుంది. మా అటవీ శాఖ తరుపునుంచి అనుమతులు ఇచ్చుటకు మాకు పర్మిషన్ లేదు. పర్మిషన్ ప్రభుత్వం నుంచే తెచ్చుకోవాలి. కానీ ప్రభుత్వ పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలి.

కేసీఆర్ సభకు భారీగా తరలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



భువనగిరిరూరల్‌లో..

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సభ సోమవారం నల్గొండలో నిర్వహించనుండగా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామం నుంచి గ్రామశాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఓరుగంటి రమేష్ గౌడ్, ఓరుగంటి వేణు, పండుగ కిరణ్, ఎస్ కే యాకుబ్, ఎస్.కె హైమద్, ఉడత రాజు, బొమ్మరం బాలరాజు, గంజి సందీప్, వి ప్రవీణ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, హరికృష్ణ, బిట్కూరి బిక్షపతి, దేవుని భాస్కర్, ఎస్కే బషీర్, నర్సింగరావు, రాంపల్లి అనిల్, పల్లెపాటి సాయికుమార్, బొమ్మరపు నవీన్ , గుండె శివ, ఎస్కే జహంగీర్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట:

ఎన్నికల తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న టిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు రాజపేట మండలం నుండి అధికంగా శ్రేణులు తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలలో అన్ని గ్రామాల నుండి ఉత్సాహంగా బయలుదేరారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కూపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జాల తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, కటకం స్వామి, ఎర్ర గోకుల జస్వంత్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మేక వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గోపిరెడ్డి, ఏమ్మ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్:

నీటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పే ప్రయత్నానికి నిరసనగా మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా గర్జన సభకు మండలకేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు నల్లగొండకు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పడమటి మమతా నరేందర్ రెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, చెరుకు శివయ్య, కొమురెల్లి సంజీవ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, డేగల పాండరి, కేసరి రాం రెడ్డి, కాసుల కృష్ణ, ముద్దసాని కిరణ్ రెడ్డి, బొడ్డుపెల్లి కృష్ణ, మామిళ్ళ రత్నయ్య, ఆకుల వెంకన్న, మోటే నరసింహ, కల్యూరి రాములు, వీరమల్ల బాలేశ్వర్, కాడిగళ్ల లింగయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు:

బీఅర్ఎస్ తలపెట్టిన చలోనల్లగొండ బహిరంగ సభకు బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి ఆధ్వర్యంలో అడ్డగుడూర్ బీఅర్ఎస్ శ్రేణులు సభకు వెళ్లాయి. వెళ్లిన వారిలో పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెలి రవి, తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి బాలెంల అరవింద్, యువనాయకులు బాలెంల నరేందర్ బాలెంల, రామకృష్ణ, యువజన అధ్యక్షుడు పయ్యావుల రమేష్, పట్టణశాఖ యువజన అధ్యక్షుడు గుడెపు నరేష్, సీనియర్ నాయకులు బాలెంల అయోధ్య, టి కృష్ణ, గుడెపు పరమేష్, గూడెపు అబ్బులు, బాలెంల మల్లయ్య, బాలెంల బాబూరావు, ఎలిజాల దయాకర్, పయ్యావుల మచ్చగిరి , గూడెపు మహేష్ , నీలం నరేష్ , బాలెంల బాబు, బాలెంల నర్సయ్య ఉన్నారు.